ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం। 13। సెప్టెంబర్। 2025 । పేజీలు 5

4

## యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం



వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున..

తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామన్నది త్వరలో వెల్లడిస్తాం

టీపీసీసీ

# బీసీ డిక్లరేషన్ సభ వాయిదా



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12. (ప్రజాజ్యోతి). ఈనెల 15న బిసి డిక్లరేషన్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ డిక్లరేషన్ సభను వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర టిపిసిసి శుక్రవారం ప్రకటించింది. ఇటీవల భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నాలుగైదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సభను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసి అత్యధికంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించలేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. గత ఎన్నికల్లో ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి బిసి డిక్లరేషన్ 42 శాతం కు కట్టుబడిందని అన్నారు. ఈ విషయంపై కామారెడ్డిలో ఈ నెల 15 నిర్వహించి బీసీ సింహ గర్జన సభలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయడానికి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఈ సభను మరోసారి అధికారికంగా ప్రకటిస్తామని టిపిసిసి ప్రకటించింది.

# కనివిని ఎరుగని సభ



5

ఆ విధంగా విజయవంతం చేద్దాం

మంత్రి సీతక్క

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

## కొనసాగుతున్న సీజనల్ వైద్య శిబిరాలు



రాజంపేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). రాజంపేట మండల కేంద్రంతో పాటు తలమడ్ల గ్రామంలో రాజంపేట పీహెచ్సి ఆధ్వర్యంలో సీజనల్ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించామని తెలిపారు. శిబిరంలో అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు నిర్వహించారు. ఫీవర్ సర్వే, మలేరియా, డెంగ్యూ, హెచ్ఐవి (%ఎ×ఐ%) రాపిడ్ టెస్టులు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విస్తరే అవకాశం ఉందని, అందువల్ల ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఉపయోగకరమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రఘురామ్, డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మహమ్మద్ మంజూర్, గంగామణి, జి.పి సెక్రటరీ అశోక్ కుమార్, వై ఆర్ జి కేర్ సుధాకర్, క్లస్టర్ లింక్ వర్కర్లు శ్వేత, లావణ్య, ఏఎన్ఎంలు చందబిబి, నాగలక్ష్మి, రజిత, చంద్రకళ, యాదమ్మ, ఆశా అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ను శుభ్రం చేద్దాం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల సమావేశం బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన గురించి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన గురించి. స్థానిక సంస్థల గురించి చర్చించడం జరిగింది. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి సెప్టెంబర్ 17 మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా ఉదయము బాన్సువాడ అయ్యప్ప మందిర్ లో మోడీ పేరు పైన అర్చన కార్యక్రమం నిర్వహించి. తర్వాత.మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో యువజన సంఘ నాయకులు యువత ప్రజలు నరేంద్ర మోడీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని. కోరడం జరిగింది. సెప్టెంబర్ 18న స్వచ్ఛభారత్ పేరిట బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను శుభ్రం చేయాలని నిర్ణయించడం జరిగింది కావున అధిక సంఖ్యలో బిజెపి అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నానునారు అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి.బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి. శంకర్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ గుడుగుడ్ల అనిల్. మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా. బిజెపి నాయకులు కొండను గంగారం సిద్ధి బాలరాజ్ అశ్విన్ విశాల్ పాశం భాస్కర్ రెడ్డి. నాగరాజ్ సాయి రెడ్డి దత్తు లక్ష్మణ్ హనుమాన్లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వైద్య శిబిరాలు

భిక్కనూరు సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల ఏడు ఉప కేంద్రాలలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాలతో , వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో, మండలంలోని అన్ని ఉప కేంద్రాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్ట్ నిర్వహణ చేస్తూ, అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేశారు.ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, దోమలు కుట్టకుండా ,పుట్టకుండా ఉండేలాగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని నినాదంతో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వైద్యాధికారి యమీమా తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణాధికారి వెంకటరమణ, మరియు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# సైబర్ నేరాలు.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

గాంధారి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) గాంధారి పీఎస్ పరిధిలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో శనివారం సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, షీ టీమ్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గాంధారి ఎస్ఐ ఆంజనేయులు సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది.పీసీ ప్రవీణ్ మాట్లాడుతూ "సైబర్ నేరాల నుంచి జాగ్రత్తగా ఉండాలి. టోల్ ఫ్రీ నంబర్ 1930, షీ టీమ్స్ నంబర్ 8712686094, అత్యవసర సమయాల్లో డయల్ 100కు కాల్ చేయాలి" అని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయొద్దని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలు, చిన్నపిల్లలపై లైంగిక నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని%ొ% తల్లిదండ్రుల మాట వినాలని, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.పోలీస్ కళాబృంద సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు.శేషారావు, పీసీ ఎస్.ప్రభాకర్, సాయిలు పాటలతో, మాటలతో సందేశాలు చేరవేశారు. కార్యక్రమంలో కామారెడ్డి షీ టీమ్స్ సభ్యులు, ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మరమ్మతులకు నోచుకోని సిద్ధ రామేశ్వరాలయం రోడ్డు

బిక్కనూరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). బిక్కనూరు మండలంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సిద్ధ రామేశ్వరాలయానికి వెళ్లే దారి లో ఎల్లమ్మ ఆలయానికి వెనుక భాగంలో గల రోడ్డు గత 15 రోజుల క్రితం కురిసిన వర్షాలకు పూర్తిగా ధ్వంసమైనప్పటికీ,తాత్కాలిక మరమ్మత్తులు చేసినప్పటికీ కూడా రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు రోడ్డు ప్రమాదకరంగా మారింది.ముఖ్యంగా ఆలయానికి వెళ్లే భక్తులు, గుర్జాకుంట, రగట్లపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీని పట్ల అధికారులు తక్షణమే స్పందించి నాణ్యమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగల రవీందర్ డిమాండ్ చేశాడు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు ముస్లిం నేత విరాళం

గాంధారి సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని సితాయిపల్లిలో ప్రతి ఏటా నవ జవాన్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈసారి ప్రత్యేకంగా గ్రామానికి చెందిన ముస్లిం నాయకుడు పఠాన్ అంజాద్ ఖాన్ రూ.15,000 విరాళం అందజేశారు.యూత్ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ "ఇలాంటి ఉదారత గ్రామంలో సామరస్యానికి ప్రతీక" అని పేర్కొన్నారు. నవరాత్రి వేడుకలను విజయవంతం చేయడంలో ఈ విరాళం తోడ్పడుతుందని తెలిపారు.





## అక్రమ షెడ్డు, ఫెన్సింగ్‌లను తొలగించరూ..

భిక్కనూరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) .భిక్కనూర్ పట్టణంలో గల ఎల్లమ్మ ఆలయ సమీపంలోని కౌసల్య కౌసల్ దేవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్ద బచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి ఏర్పాటుచేసిన కౌసల్య ఎన్ క్లేవ్ వెంచర్ లో గ్రామ పంచాయతీకి సంబంధించిన 20 □ ప్రభుత్వ భూమిని కబ్జ చేసి వెంచర్ నిర్మించి, రేకుల షెడ్డు మరియు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంపై, సెప్టెంబర్ 8న కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగల రవీందర్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదు అంటే? నాయకులకు లోబడి అధికారులు పనిచేస్తున్నారా ? ప్రభుత్వ భూమి అంటే ప్రజల ఆస్తి ,ప్రజల ఆస్తిని కాపాడకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమా ? ఇదే అధికారుల పనితీరా? ప్రజావాణి నిర్వహణ నామ మాత్రమేనా? అని ప్రశ్నించాడు.సోమవారం హైదరాబాదులోని సచివాలయం స్టేట్ సెక్రటరీ నీ కలిసి ఈ విషయం పై మరల ఫిర్యాదు చేస్తా అన్నాడు.తక్షణమే అక్రమ వెంచర్లలో నిర్మించిన షెడ్డు నిర్మాణం, మరియు ఫెన్సింగ్ ని తొలగించాలని డిమాండ్ చేశాడు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

సదాశివనగర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి). తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు ఇటీవల విడుదలయిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ -2025 లో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాలకి చెందిన ఎం.లావణ్య మైక్రో బయాలజీలో 29వ ర్యాంక్, డి.ప్రవళిక డేటా సైన్స్ లో 30వ ర్యాంక్, సి.హెచ్. అర్చన ఫిజిక్స్ లో 35 వ ర్యాంక్, హెచ్. వైష్ణవి బోటనీ లో 54 వ ర్యాంక్, కే. సంగీత కంప్యూటర్ సైన్స్ లో 71 వ ర్యాంక్, టి. ప్రవళిక బోటనీ లో 85 వ ర్యాంక్ సాధించారు. మరియు ఇంతే కాకుండా 200 లోపు ర్యాంక్ లు ఏడుగురు విద్యార్థులు, 300 లోపు ర్యాంక్ లు నలుగురు విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

# ముదిరాజ్ లను బీసీ-ఏలోకి మార్చాలి



ఎల్లారెడ్డి సెప్టెంబర్ - 12(ప్రజా జ్యోతి ). ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గం రాజకీయ, ఆర్థిక పరంగా వెనుకబడి ఉన్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులను బీసీ%-%డి నుండి బీసీ%-%ఏ లోకి మార్చాలని అన్నారు. మండల అధ్యక్షులు ప్యాలాల రాములు మాట్లాడుతూ, ముదిరాజ్ వర్గం శతాబ్దాలుగా కార్మికులు, కూలీలగా చిన్న వృత్తులపై ఆధారపడి ఆత్మగౌరవ జీవితం గడుపుతున్నప్పటికీ సరైన గుర్తింపు లేకపోవడం అన్యాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్యాలాల రాములు, ఉపాధ్యక్షులు నీల సిద్దిరాములు, బోనగిరి ఎల్లయ్య, గాదె బలయ్య, జక్కుల అశోక్, జనరల్ సెక్రటరీ గొనె శ్రీకాంత్, మండల కమిటీ యూత్ అధ్యక్షుడు కిరణ్ తేజ, ఉపాధ్యక్షులు నీల రవి, జనుముల పోచయ్య, బత్తుల రాములు, కార్యవర్గ సభ్యుడు నిజ్జన మహేందర్, కన్నెబోయిన రాజు, ముదిరాజ్ సంఘ సభ్యులు మర్రి బాలకిషన్, బైండ్ల హనుమంతు, ఇసాయిపేట కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమమే లక్ష్యం



బిక్కనూరు సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి). భిక్కనూరు పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం సమావేశం లో బిసి లను ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు, నిరంతర పోరాటం చేస్తామని, ముఖ్యంగా బీసీలకు ప్రత్యేకమైన హెూదాను కల్పిస్తూ,42% రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు తమ పోరాటం ఆగదని, బీసీల సంక్షేమమే తమ ఆశయమని ,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, మరియు జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్గొండ,అన్నారం తాండ మధ్య రోడ్డుకు మరమ్మతు పనులు

రాజంపేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). ఆర్గొండ,అన్నారం తాండ మధ్య రోడ్డుకు మరమ్మత్తు పనులను శుక్రవారం చేపట్టారు.ఇటీవలి భారీ వర్షాల కారణంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలంలో ఆర్గొండ %-% అన్నారం తాండ మధ్య ఉన్న బ్రిడ్జిల వద్ద రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్న విషయం గురువారం ప్రజాజ్యోతి దినపత్రికలో రోడ్లపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అనే శీర్షికతో ప్రచురమైన కథనానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, కాంట్రాక్టర్ సమన్వయంతో గురువారం తాత్కాలిక రోడ్డు పనులు చేపట్టారు. టిప్పర్ల సహాయంతో మోరంను పోసి రోడ్లను చదును చేసి రవాణా సౌకర్యం కల్పించారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి పర్యవేక్షణలో ఈ పనులు పూర్తి అయ్యాయి. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి వెంటనే చర్యలు తీసుకునేలా చేసిన ప్రజా జ్యోతి పాత్రపై మండల ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.




## విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేత



రామారెడ్డి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలోని గిద్ద ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నా రెడ్డి సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్ రెడ్డిపరీక్ష మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం జరిగింది. నా రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహకరించాలనే ఉద్దేశంతో, మండలంలోని పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పేద విద్యార్థుల చదువులకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.విద్యార్థులు కష్టపడి, మంచి చదువులు చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రగోతం రెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యమా?



బిక్కనూరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలం లోని రామేశ్వర్ పల్లి తిప్పాపూర్ , మోటాట్ పల్లి , బాగిర్తిపల్లి గ్రామాలలో గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే నష్ట పరిహారానికి సంబంధించిన సర్వే పూర్తిస్థాయిలో చేయకుండానే, పూర్తి చేశామని వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, తమకు జరిగిన పంట నష్టాన్ని ఎవరితో చెప్పుకోవాలో తెలియక రైతులు ఆవేదనతో "ప్రజా జ్యోతి" పత్రికను ఆశ్రయించారు. దేశానికి వెన్నుముక అయిన రైతన్నను పట్టించుకోని ప్రభుత్వ అధికారి నిర్లక్ష్యానికి ప్రతిఫలం పేద రైతుల ప్రాణాలా? అని ప్రజా జ్యోతి విలేకరి ఫోన్ ద్వారా ప్రశ్నించగా, మండల వ్యవసాయ అధికారి అయిన రవీందర్ ని అడిగితే మీరు ఏమి చేసుకోగలిగితే అది చేసుకోండి అని మొండి వైఖరితో సమాధానం ఇచ్చాడు. ఎవరి అండదండలతో ఇలాంటి నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తున్నారనేది ఉన్నతాధికారులు తేల్చాలి.వీరి ఇరువురి పట్ల శాఖాపరమైన చర్యలు తీసుకొని, తక్షణమే సస్పెండ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## గాంధారి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సింగసాని శ్రీనివాస్



గాంధారి సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా సింగసాని శ్రీనివాస్ నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు టి. కుమార్ రావు శనివారం నియామక పత్రాన్ని శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సింగసాని శ్రీనివాస్ మాట్లాడుతూ%ో% "తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు" తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.. ప్రవీణ్ గౌడ్



రామారెడ్డి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ప్రవీణ్ గౌడ్ ను నియమించడం జరిగిందని ఆ పార్టీ ప్రతినిధులు శుక్రవారం పత్రిక ముఖంగా తెలిపారు. ఈ శుభ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు, ధన్యవాదాలు తెలపడం జరిగింది. తదుపరి మండల కోఆర్డినేటర్ లకు, ఆయా గ్రామాల అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ ప్రతిష్ట కొరకు కట్టుబడి ఉంటానని, పార్టీ అధిష్టానం మేరకు పనిచేయడం జరుగుతుందని ఇందుకు గాను ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయం శిక్షణ



బిక్కనూరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి). బిక్కనూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ఆధ్వర్యంలో..స్వచ్ఛ హరిత విద్యాలయం రేటింగ్ పైన మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ,ప్రాథమిక ఉన్నత పాఠశాలల,మరియు జూనియర్ కళాశాల, కేజీబీవీ, ఎంజేపి, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.%ఖణ×ాజు ఎశీసవ% (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) ఉన్న ప్రతి విద్యా సంస్థ ఆన్లైన్ లో తమ విద్యా సంస్థ యొక్క వివరాలు వాటర్ హైజెన్, శానిటేషన్ అంశాల పైన వివరాలు మరియు, ఫోటోలు అప్లోడ్ చేయాలని, శిక్షణలో వివరించారు.ఈ నెల 30లోగా ఆన్లైన్లో తమ పాఠశాల వివరాలను నమోదు చేయాలని చెప్పడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో బిక్నూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, మరియు రిసోర్స్ పర్సన్ సురేందర్, మండలంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి) నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లింలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని మసీదు నుండి జాతీయ రహదారి గుండా శాంతి ర్యాలీ చేపట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .ప్రవక్త సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నేడు జాతీయ లోక్ అదాలత్

**- జిల్లాలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు**



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12. (ప్రజాజ్యోతి). తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో, జాతీయ లోక్ అదాలత్ ను 13-09-2025 (రెండవ శనివారం) నాడు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నారనీ కామారెడ్జి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.నాగరాణి తెలిపారు. జిల్లాలోని కక్షిదారులు అందరూ ఈ లోక్ అదాలత్‌లో పాల్గొని, పెండింగ్ కేసులు వివాదాలను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి వారి విజ్ఞప్తి అని రాజీ మార్గమే రాజ మార్గం అన్నారు.

## పోచారం ప్రధాన కాలువకు మరమ్మతు పనులు



నాగిరెడ్డి పేట్, సెప్టెంబర్13(ప్రజాజ్యోతి). ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో వరదలు పోటెత్తడంతో నాగిరెడ్డిపేట్ గ్రామంలో పటేల్ చెరువుకు గండి పడడంతో శుక్రవారం మరమ్మత్తు పనులను ప్రారంభించినట్లు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మరమ్మత్తు పనులను 33 లక్షల నిధులతో యుద్ధ ప్రాదిపదికన చేపడుతున్నామని రెండు రోజుల్లో పూర్తి చేస్తామని డిఈ తెలిపారు.

## ఓపెన్ స్కూల్ ద్వారా ఎస్ఎస్సి, ఇంటర్ ఎగ్జామ్స్ రాయవచ్చు




నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 12 (ప్రజా జ్యోతి). టెన్త్ చదవకుండా మధ్యలోనే మానేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ విధానంలో టెన్త్, ఇంటర్, ఐదు, ఆరవ మధ్యలోనే బడికి మానేసిన వారికి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఎగ్జామ్ రాసేవారికి ఓపెన్ స్కూల్ ఫీజులు మీసేవ కేంద్రంలో చెల్లించుకోవచ్చని సిరికొండ మండల ఇంచార్జ్ ఎంఈఓ రాములు తెలిపారు. పూర్తి వివరాల కొరకు విద్యాశాఖ అధికారి, హెడ్మాస్టర్ లను, ఐకెపి సిబ్బంది, లేదా మీసేవ కేంద్రాలను సాంప్రదించాలని తెలిపారు.

## ఎస్ఎస్సి బ్యాచ్ ఆర్థిక సహాయం

నిజామా బాద్ రూరల్: సెప్టెంబర్, 12 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో గత నెలలో భారీ వర్షాలతో కోళ్ల ఫారం కొట్టుకపోవడంతో ఆర్థికంగా చాలా నష్టపోయారు. మిత్రుడు నష్టపోయాడన్న ఆలోచనతో పెద్ద వాల్గోట్ పాఠశాలలో 2005- 2006 పదవ తరగతి బ్యాచ్ మిత్రులందరికీ ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దల గంగాధర్, గోపాల్, డాక్టర్ రాకేష్ ,సతీష్, జై కుమార్, సాయిలు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

**మంత్రి వాకటి శ్రీహరి**




నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 12 (ప్రజా జ్యోతి). తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ కారణమని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ క్రీడలు, యువజన సర్వీసెస్ శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. నగరంలోని బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రమంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడారు. రాష్ట్రానికి సరిపడంత యూరియా పంపకుండా కేంద్రం ద్రోహం చేస్తుందని, దీంతో తెలంగాణ రాష్ట్ర రైతుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటివరకు రైతులకు యూరియా సరిపడినంత పంపిణీ చేశామని, ఈ వర్షాకాలంలో పంటలు ఎక్కువగా పండిస్తున్న తరుణంలో యూరియా ఎక్కువ అవసరం ఉన్నందున కొంత ఇబ్బంది కలిగినప్పటికీ, రైతులు కొంతమంది స్టాక్ ఉంచుకోవడంతో ఇతర రైతులకు దొరకడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రతి సంక్షేమ పథకాలపై, నిధులపై, యూరియా సరఫరా పై మాట్లాడడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కట్టుబడిందని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. బీసీలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లుకు ఇంకా గవర్నర్ ఆమోదం తెలుపలేదని, దీనిపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపారు. కామారెడ్డి లో నిర్వహించబోయే సభ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలపై ప్రకటన చేస్తామని మంత్రి వాకాటి తెలిపారు. జనాభా ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్ ఉండాలనేది రాహుల్ గాంధీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్ సాధించిన తర్వాతే సంస్థాగత ఎన్నికలకు వెళ్తామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చూస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దీనికి అనుకూలంగా పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నిర్వహించేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ పంపించమని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీలను రాజకీయంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, డైరీ ఫాం కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమకు ప్రాధాన్యం

**- డెయిరీ టెక్నాలజీ పెరుగుతున్న డిమాండ్**

**- ఎంటెక్ కోర్సు కోసం ఢిల్లీకి**

**- యువతకు ఉద్యోగావకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం**

**మంత్రి వాకిటి శ్రీహరి**



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12. (ప్రజాజ్యోతి). కామారెడ్డి పాడి పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం డైరీ కళాశాల తోపాటు రాజంపేటలోని డెయిరీ ని మంత్రి విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇటీవల డైరీ కోర్సుకు బాగా డిమాండ్ పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక డైరీ కళాశాల కామారెడ్డి ఉందని , ప్రస్తుతం బీటెక్ కోర్స్ అందుబాటులో ఉందన్నారు డెయిరీ ఎంటెక్ కోర్సు ప్రారంభించడానికి కళాశాలకు అన్ని అర్హతలున్నాయన్నారు. ఢిల్లీకి వెళ్లి ఎంటెక్ కోర్సులో తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. కొంతకాలంగా డెయిరీ కోర్సు చదివిన విద్యార్థులకు ప్రముఖ డెయిరీ కంపెనీలో మంచి వేతనంతో ఉద్యోగావకాశాలు లభిస్తుండటంతో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశాలకు భారీగా డిమాండ్ పెరిగినట్లు చెప్పారు. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్ సర్కార్ సరికొత్త మార్పు తెచ్చిందన్నారు. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించి, ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు వచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కుతుందన్నారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో విజయ డెయిరీ బలోపేతమైందన్నారు. డెయిరీ అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా అనేక పథకాలను అమలు చేసి రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. టీజీడీడీసీఎఫ్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డి డెయిరీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో నిబద్ధతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. శిథిలావస్థలో ఉన్న డెయిరీ ని ఆధునీకరించాలని చైర్మన్ మంత్రికి చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, డిడి నాగేశ్వరరావు, జీఎం మధుసూదన్, కవిత ధనరాజ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షుడిగా మహేందర్ రెడ్డి

ప్రజా జ్యోతి బీర్కూర్ సెప్టెంబర్12. టి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ బీర్కూర్, ఆధ్వర్యంలో బీర్కూరు హైస్కూల్లో కామారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ మహేందర్ రెడ్డి రాష్ట్ర ఆర్టియు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వల్ల కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీర్కూరు ప్రధాన అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్, నాగరాజు, బాన్సువాడ రూరల్ అధ్యక్షులు నర్వ శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ, మేకల గంగాధర్, నరహరి, విఠల్, రామ ఆంజనేయులు, రాజు, కాకాయ్య ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.




## పరీక్షలు ప్రశాంతం

నిజాంబాద్ రూరల్: సెప్టెంబర్, 12 (ప్రజా జ్యోతి). తెలంగాణ యూనివర్సిటీలో పరిధిలోని ఎల్.ఎల్.బి మరియు ఎల్.ఎల్.ఎమ్ నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ పరీక్షలు మూడవ రోజు జరిగిన పరీక్షలకు ఉదయం 28 మంది విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు హాజరైనారు 02 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. తొమ్మిదవ రోజు ఏం.ఎడ్ ఒకటవ, రెండవ,మూడవ మరియు నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలకు ఈరోజు ఉదయం ఇద్దరు విద్యార్థులకుగాను ఇద్దరువిద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 29 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులు హాజరు కాగా 01 విద్యార్థి గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు

# కనివిని ఎరుగని రీతిలో సభ

## ఆ విధంగా విజయవంతం చేద్దాం

### మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12. (ప్రజాజ్యోతి) కామారెడ్డి లో నిర్వహిస్తున్న బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ మాచారెడ్డి పాల్వంచ, మండల కేంద్రాలలో ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ కామారెడ్డిని కొడంగల్ తో సమానంగా అభివృద్ధి చేస్తానని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఏవైతే వాగ్దానాలు ఇచ్చాము అవి నెరవేరుస్తున్నాం అన్నారు. బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ మా నివాసంలోనే జరిగిందనీ, కామారెడ్డి పట్టణంలోనే డిక్లేర్ చేశారు. అమలు విజయోత్సవ సభ కూడా కామారెడ్డిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సభను ఎప్పుడు నిర్వహించిన కనివిని ఎరగని రీతిలో విజయవంతం చేసి బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు చేయాలన్నారు. కామారెడ్డి ప్రజలు ఇక ముందైనా సరైన నిర్ణయం తీసుకోవాలి సరైన నాయకున్ని ఎన్నుకోవాలి. ఒకరు ప్రస్తుత ముఖ్యమంత్రి, ఒకరు అప్పటి ముఖ్యమంత్రి వారిద్దరిని వదిలేసి మూడో వ్యక్తిని గెలిపిస్తే ఈరోజు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొంది పార్లమెంట్ లో ఆమోదింప చేయడానికి ఢిల్లీలో ధర్నా చేసాం బిజెపి అసలు రంగు బయట పెట్టాం అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల ఓటు హక్కును తొలగిస్తోందని, దేశ సంపదను అంబానీ, అదానీ వంటి ఉన్నత వర్గాలకు దోచిపెడుతోందని విమర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో సభ ఎప్పుడు నిర్వహించిన కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలనీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ముందుకు వెళు_న్నామన్నారు. సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు. నీతి, నిజాయితీతో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు. కులగణనలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజనీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకనబద్ధులై సభకు తరలిరావాలని కోరారు. కేటీఆర్ సోషల్ మీడియాను అడ్డంగా చేసుకొని అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నాడన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు పేదలకు ఇల్లు ఇవ్వలేదు రుణమాఫీ చేయలేదు డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వలేదు, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఎన్నెన్నో కొత్త పథకాలు తీసుకువస్తూ మహిళా క్యాంటీన్లు మహిళలకు బస్సులు, పెట్రోల్ బంకులు, ఇలా అనేకమైన పథకాలు తీసుకువచ్చి వారిని ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇండ్లు ఇస్తున్నాం, ఉచిత కరెంట్ అందిస్తున్న , 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం , మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేస్తున్నాం, ఒకేసారి 9,000 కోట్ల రూపాయలతో రైతులకు రైతు భరోసా అందించాం, 50,000 మంది ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. యూరియా అందించే బాధ్యత కేంద్రానిది మేము కూడా చాలా ప్రయత్నాలు చేస్తున్నాం ఎలాంటి కొరత పడకుండా రైతులకు సరిపడా యూరియాను అందిస్తున్నాం. అందరు సోషల్ మీడియా వేదికగా యూరియా కొరత సృష్టిస్తున్నారు అన్నారు.కొందరు కులం పేరుతో రాజకీయాలు చేస్తూ మన మధ్య గొడవలు సృష్టిస్తున్నారు. దేవుడు గుడిలో ఉండాలి మతం భక్తి గుండెల్లో ఉండాలన్నారు.

